16069601

సుందరోపి సుశీలోపి కులీనోపి ధనేనపి
న శోభతే విద్యాహీనే విద్యాసర్వస్య భూషణం

ప్రేమస్వరూపులైన విద్యార్థులారా!

సౌందర్యము, సౌశీల్యము, సౌజన్యము, సౌభ్రాతృత్వము ఇవి ఎన్ని ఉండినప్పటికిని సంస్కృతియే లేకుండిన ఇవన్నియు నిరుపయోగములే. సంస్కృతి లేని జీవితము కేవలము దేవుడు లేని గుడి వంటిది. నీరు లేని పైరు వంటిది. కరెంటు లేని వైరు వంటిది. ఇట్టి జీవితము ఈ విశాలమైన ప్రపంచమందు ఏవిధమైన సుఖశాంతులు పొందగలదు! ఈనాటి ప్రపంచములో అనేక విధములైన శక్తి సామర్థ్యములు ఆర్జించి అనేక పరిశోధనలు సల్పి విజ్ఞాన శాస్త్రమందు అతిప్రవీణులని పేరు పొందిన అమెరికా, రష్యా దేశములు ఎంతయో గర్వించుచున్నవి. కాని వేదకాలమునుండి భారతదేశము వైజ్ఞాన శాస్త్రమందు అనంతమైన అభివృద్ధులను చూచింది. అనుభవములను అనుభవించింది; ఆదర్శముల నందించింది.

ఈనాటి భారతదేశ చరిత్ర వేదకాలమునుండియే ప్రారంభమైంది. వేదమందు పవిత్రమైన మంత్రములు, శక్తివంతమైన యంత్రములు, మహా తీవ్రమైన తంత్రములు యీనాడే ప్రారంభమైనవి. ఆధ్యాత్మిక జీవితమునకు వేదమే ప్రమాణము, ఆధారము. వేదములలో అథర్వణ వేదమును అనేకమంది పరిశోధనలు జరుపుతూ వచ్చారు. జపానువారు, జర్మనీవారు ఈ అథర్వణ వేదమును అనేక విధములుగా పరిశోధనలు చేస్తూ వచ్చారు. భారతీయుల యొక్క పవిత్ర చరిత్ర ఇట్టిది అట్టిది అని ఎవరు వర్ణించలేరు. మొట్టమొదట భారతీయుల నోటినుండి వచ్చిన పదము వేదమే. ప్రతి భారతీయ మానవుడు మొట్టమొదట వేదము పలుకుతూ వచ్చాడు. దానిని గ్రిఫిత్ అనే జర్మనీ దేశస్థుడు అనేక విధముల పరిశోధనలు సలుపుతూ వచ్చాడు. ఈ వేదమునుండియే గొప్ప సైంటిస్టు అయిన విశ్వామిత్రుడు గాయత్రీ మంత్రమును ఆవిష్కరింప చేశాడు. ఈ విశ్వామిత్రుడు కేవలము గాయత్రీ మంత్రము ఉచ్ఛరించుటే కాక ఆదిత్య తేజస్సునుండి అనేక పరిశోధనలు చేసి ఆగ్నేయాస్త్రము, ప్రకాశాస్త్రము ఇలాంటి గొప్ప అస్త్రశస్త్రములను తాను

16069602

కనిపెడుతూ వచ్చాడు. అట్టి అస్త్రములన్నీ శ్రీరామచంద్రునకు అర్పితము చేస్తూ వచ్చాడు. ఇది ఎన్నో వేల సంవత్సరముల పూర్వము జరిగినది. భారతీయులు విజ్ఞాన శాస్త్రమందు వెనుకబడిన వారు కాదు. భారతీయులు శోధించి సాధించి విడచిన దానినే ఈనాడు విదేశీయులంతా ఆధారము చేసుకుంటున్నారు. ఇంతే కాదు. మరికొన్ని సాధారణమైనవి. ఏరోప్లేను. అమెరికాలో రైట్ బ్రదర్సు 1903 సం॥లో కనిపెట్టారు. కానీ 1896లో జర్మనీ వారు కనిపెట్టారు. దీనిని కనిపెట్టిన వ్యక్తి ఎవరు? లిలి తా. కనిపెట్టాడు. కాని కట్టకడపటికి క్రిందపడి మరణించాడు. 1895లో మన భారతీయులు మొట్టమొదట కనిపెట్టారు. శివరావ్ బాపూజీ భటుర్డే అని బొంబాయిలో ఉండేవాడు. అతను 1500 అడుగులు పైకి వెళ్ళాడు. అతనికి తగిన సహాయం ఆనాటి బరోడా మహారాజు మహాదేవ గోవింద రణా అనే అతను అనేక విధములుగా చేశాడు. 1895లోనే భారతీయులు కనిపెట్టారు ఈ విమాన యంత్రమును. ఇంత మాత్రమే కాదు. గణిత శాస్త్రమంతా భారతదేశము నుండి వచ్చినదే. ఈ విధంగా విచారణ చేసి చూస్తే అన్నింటిలో భారతదేశమే ముందంజ వేస్తోంది. కాని దురదృష్టవశాత్తు భారత దేశంలో ఐకమత్యము లేక పోవటం వలన, అసూయ పెరిగి పోవటం చేత దీనిని సరైన రీతిలో ప్రచారత్రు బాధలు సలుప లేక పోయాయి. ఇంక వైద్యశాస్త్రములో భారద్వాజ మహర్షి కృషి చేశాడు. అస్త్రశస్త్రవిద్యలచేత ఈ శాస్త్ర పరిశోధనలు చేశాడు. అనగా ఈనాటి ఆపరేషన్లు అన్నీ కూడను ఆనాడే భారద్వాజుడు కనిపెట్టాడు. ఇంక ప్రపంచమునకు ఒక ధర్మము కావాలి. 'ధర్మో రక్షతి రక్షితః' అదియే జగత్తును రక్షించేది. ఈ ధర్మశాస్త్రమును మనుచక్రవర్తి కనిపెట్టాడు. న్యాయశాస్త్రమును గౌతముడు కనిపెట్టాడు అర్థశాస్త్రమును చాణుక్యుడు కనిపెట్టాడు. ఈ సకల విద్యలు భారతదేశమునుండి ఆవిర్భవించినవే. ఇట్టి పవిత్రమైన భారతదేశము యొక్క శక్తి సామర్థ్యములు ఈనాడు విద్యార్థులు గుర్తించుకొనలేక విదేశీయులపై ఆధారపడుతూ వస్తున్నారు. అన్ని శక్తులు కూడ మంత్రయంత్ర తంత్ర శక్తులన్నీ భారత దేశమునుండియే వెలువడినవి.

ఇంతియే కాదు. స్త్రీ జాతియందు గతించిన పతిని దక్కించుకున్నది సావిత్రి. ఆమె యొక్క శక్తి సామర్థ్యములు చాలా గొప్పవి. తన పతి మరణించకుండా ఉండేందుకు సూర్యోదయము కాకుండా చేసింది సుమతి. ఇలాంటి గొప్పశక్తులు స్త్రీపురుషులందు భారతదేశములో నాటినుండి నేటి వరకు ప్రకాశిస్తూ వస్తున్నవి. భారతీయ సంస్కృతి ఇట్టిది అట్టిది అని చెప్పుటకు వీలుకాదు. అనంతమైన సముద్రము వంటిది. ఈ సముద్రమును ఎన్ని పంపుసెట్లతో కొట్టినప్పటికి ఇది ఒక్క

ఇంచి కూడా తగ్గదు. సమత్వంతో ఉంటుంది భారతీయ సంస్కృతి. ఎన్ని నదులో వర్షాకాలములో ప్రవహించి చేరిపోతున్నాయి సముద్రంలో. కాని ఒక ఇంచైనా పెరగటం లేదు. నిత్యము సూర్యుని యొక్క వేడి చేత నీరు ఆవిరై పోతుంది. కాని ఇంచి అయినా పెరగదు. తరగదు. పెరిగి తరగని స్థితియే భారతీయ సంస్కృతి. ఎవరు ఎన్నివిధములైన ప్రమాదములు సంభవింప చేసినప్పటికి ఈ భారతదేశమందు సంస్కృతి అనేది నేటికి ప్రాణముతోనే ఉంటున్నది. ఎన్ని దేశముల వారో ఈ సంస్కృతిని నిర్మూలనం గావించాలని ప్రయత్నించారు. కాని ఒక్కరు కూడా దీనిని కదలించ లేకపోయారు. ఈ భారతీయ సంస్కృతి ఒక్క భారతదేశమునకే పరిమితమైనది కాదు. యావత్ ప్రపంచమునకే ఇది యదార్థమైనది. అందరు కలిసి మెలసి ఉండాలి. అందరు కలిసిమెలసి జీవించాలి. అందరు కలిసిమెలసి ఆనందముగా ఉండాలి. అందరు కలిసిమెలసి అన్యోన్యంగా ఉండాలి. కనుకనే మానవత్వమునను చెందినది ఈ సంస్కృతి. ఏ దేశములో పుట్టినా రంగులు వేరు కావచ్చు, పేర్లు వేరు కావచ్చు. రూపములు వేరు కావచ్చు. కాని మానవత్వము ఒక్కటే. కనుక ఎక్కడికి పోయినప్పటికి మానవత్వం ఒకే జాతి. ఆ జాతికి ఏ భేదములు లేవు. ఇట్టి భేదములు లేని తత్త్వమును భోధించింది భారతీయ సంస్కృతి.

కొందరు పండితులు దైవాన్వేషణ అనగా దైవమును వెతకటము అని అర్థము చెప్తారు. కాని ఇది వెతకటం కాదు. సర్వత్రా ఉన్న దైవమును వెతికేది ఎక్కడ? సర్వజీవులందున్న దైవమును వెతికేది ఎవరు? అయితే ఈ అన్వేషణ అనే పదము ఎలా పుట్టింది? దైవము జపము చేతనో లేక ధ్యానం చేతనో లేక భజన చేతనో లేక పూజల చేతనో లభ్యమయ్యేది కాదు. ఇవన్ని కేవలము స్థిర చిత్తమునకు సహాయము చేసే సత్కర్మలే. దైవాన్వేషణ అనగా ఏమిటి? రాగ ద్వేష అహంకారములను వదలించుకోటమే అన్వేషణ. నిప్పు ఉంది. ఈ నిప్పును అలక్ష్యము చేయటం చేత దాని మీద నివురు వచ్చి కప్పుతుంటుంది. ఈ నివురును ఎలా తియ్యాలి? ఈ నివురు ఎలా వచ్చింది? అగ్నినుండే వచ్చింది. అగ్నినే మూసివేసింది. మేఘములు ఎక్కడనుండి వచ్చాయి. సూర్యుని తేజస్సు నుండి వచ్చాయి. సూర్యుని తేజస్సునుండి వచ్చిన మేఘములే సూర్యుని కప్పి వేస్తున్నాయి. ఒక బావిలో ఉపయోగించని నీరుండినప్పుడు ఆ నీటినుండే పాచి ప్రారంభమవుతుంది. ఆ నాచు నీటిని కప్పివేస్తుంది. మన కంటి దృష్టి ఉంది. కాని కాట్రాక్ట్ బయలుదేరితే దృష్టిని కవర్ చేస్తుంది. ఇది ఎక్కడ నుండి వచ్చింది? కంటి నుండే వచ్చింది. బయటనుండి రాలేదు.

16069604

నిప్పునుండి వచ్చిన నివురు పోవాలంటే ఉఫ్ అని ఊదాలి. ఆ నివురు పోతే నిప్పు కనిపిస్తుంది. చల్లని గాలులు వీస్తే మేఘములు కదలిపోతాయి. సూర్యుడు కనిపిస్తాడు. సూర్యుడు క్రొత్తగా ఉద్భవించలేదు. అదే విధముగా పైన కప్పిన నాచు తోసేస్తే నీరు కనిపిస్తుంది. కంటిలోని పొరను తీసేస్తే తిరిగి దృష్టి వస్తుంది. అదే విధముగా మానవుని ఆవరించిన రాగద్వేష అహంకారములు మూడూ మానవత్వమనే దివ్యత్వమును మరపింప చేస్తున్నాయి. ఈ రాగద్వేష అహంకారములు దూరము చేస్తే మన దివ్యత్వము మనకు సాక్షాత్కరిస్తుంది.

ఈ విధమైన శాస్త్రములను భారతదేశము ప్రజలకు ఆదేశిస్తూ వస్తున్నది. ప్రాచీనకాలము లో సంస్కృతము అందరికి తెలిసినదిగా ఉండేది. రానురాను భారతదేశములో సంస్కృత భాష అడుగంటి పోయింది. భారతీయ చరిత్రలన్ని, శాస్త్రములన్నీ సంస్కృతములోనే నిండినవి. భారతదేశ సంస్కృతిని ఎవరు ఏ విధముగా తీర్చుకోలేరు. ఇటువంటి సంస్కృతిని మనము ఈనాడు మరచి లేని పోని సంస్కృతిలో మనము పాలుపడి మన దివ్యత్వమును మన స్వరూపమును మనం మరచిపోతున్నాము. ప్రాకృతమైన వాంఛలు పెరిగిపోతున్నాయి. అంతర్భావ సంబంధమైన వాంఛలు తరిగిపోతున్నాయి. మొట్ట మొదట అంతర్భావమును అభివృద్ధింప చేసుకోవాలి. బాహ్యమైన వి క్షణభంగురములు.

విద్యార్థులారా! మీరు యువకులు. మీరు యవ్వనములో అనేక అలలు తెరలు పొరలు పుడుతుంటాయి. దానికే శంకరులవారు చెప్పారు. 'మాకురు ధనజన యవ్వనగర్వం, హరతి నిమేషా కాలా సర్వం.' ఏమిటి యవ్వనగర్వం. మధ్యలో వచ్చి మధ్యలో పోయేది. ఒక అరనిముషములో కదలిపోయేది. అటువంటి దానిని మనం శాశ్వతంగా భావిస్తున్నాము. శాశ్వతమైన ఆనందమును క్షణభంగురముగా భావిస్తున్నాము. ఇది కాదు. మనము నేర్చే విద్యలన్ని సంస్కారములతో కూడినవిగా ఉంటుండాలి. కాశిలో శంకరులవారు శిష్యులతో స్నానమునకు బయలుదేరి వెళ్ళారు. వృద్ధుడైన పండితుడు డుకృఞ్కరణే అని వల్లిస్తున్నాడు. విన్నాడు శంకరులవారు. ఏమిటి ఈ పిచ్చి విద్యలు. ఏమిటి ఈ వ్యాకరణము. డుకృఞ్ కరణే ఏ విధమైన సహాయము చేస్తున్నాది.? ఏ సహాయము చేయదు. పిచ్చివాడా! ఇది కేవలము నిన్ను ఉద్ధరిస్తుందని విశ్వసిస్తున్నావు.

భజగోవిందం భజగోవిందం గోవిందం భజ మూఢమతే
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్కరణే.

ఓ పిచ్చివాడా! ఏమిటి ఈ డుకృఞ్కరణే, ఏమిటి రక్షిస్తుంది నిన్ను. ఏ ప్రమాదములో నిన్ను రక్షిస్తుంది

రక్షించబడు. భగవంతుని స్మరించు. గోవిందుడు ఎక్కడ? కేవలం నీయందే ఉంటున్నాడు. దైవత్వము బయట ప్రదేశములో లేదు. సర్వత్రా ఉంటున్నాది. లోపల వెలుపల సర్వత్రా ఉంటున్నాది. కానీ ఏమీ తెలియనివాడు భగవంతుని వెతుకుతున్నాడు. ఇది కేవలము మూర్ఖత్వమే అవుతుంది. ఇది వెతకవలసినది కాదు. తెలుసుకోవలసినది. ఏ విధంగా. తనకున్న దుర్గుణములు దూరము చేస్తే దానిపాటికి అదే బయటపడుతుంది. ఇవన్నీ దానికి కప్పబడినవి. కప్పబడినవి తీసివేస్తే నీ స్వస్వరూపము నీకు సందర్శనమవుతుంది.

మానవుని యందనేక శస్త్రాలుంటున్నాయి. ఈ సైంటిస్టులు ఏమేమి కనిపెడుతున్నారో ఆ సర్వశస్త్రాలు మానవుని యందే ఉంటున్నాయి. కేవలము బాహ్యమైన పరిశోధనలు సల్పుతూ వస్తున్నారే గానీ అంతర పరిశోధనలు సల్పటం లేదు. ఆ మనిషి ఉన్నాడు. కెమెరాలో ఫోటో తీస్తే ఆ మనిషి పిక్చరు ఫోటోగా వస్తుంది. అయితే ఎలాంటి పిక్చరు వస్తుంది. దేహముపై ఏఏ భాగములున్నాయో, ఏ వస్త్రములు వేసుకున్నాడో ఏ ఏ రంగులుంటున్నాయో అవన్నీ వస్తున్నాయి. అయితే బాహ్యమైనవి వస్తున్నాయి గానీ అంతరమైనవి రావటం లేదు. అయితే X-రే ఫోటో తీస్తే bones అవి వస్తాయి. ఈనాటి విద్యలు ఈ బాహ్యమైన ఫోటోగ్రాఫుల వంటివి. ఆధ్యాత్మిక విద్య X-రే ఫోటో వంటిది. లోపలనున్నదంతా కనిపించేది. కనుక ఆధ్యాత్మికము అత్యవసరము. ఈనాడు నైతికము, ధార్మికము, ఆధ్యాత్మికము మూడు లేని చదువులుగా రూపొందుతున్నాయి.

ఆనాటి విశ్వామిత్రుడు గొప్ప తపస్సు చేశాడు. తపస్సు చేయటం చేత ఆదిత్య హృదయము కనిపెట్టాడు. ఆదిత్య హృదయమునుండి ఇన్ని అస్త్రములు ప్రారంభమైనాయి. ఇంత గొప్ప అస్త్రములుండి శ్రీరామచంద్రుని ఎందుకు శరణు జొచ్చాడు? ఆ రాక్షసులను చంపలానికి శ్రీరామచంద్రుని ఎందుకు ఆశ్రయించాడు? అక్కడ కొన్ని పద్ధతులుంటున్నాయి. విశ్వామిత్రుడు తపస్సు చేస్తున్నప్పుడు యోగము చేయాలి. యాగము చేసే సమయంలో ఆ వ్యక్తి ఏ హింసలను పొల్పరాదు. యాగదీక్ష పూనాడు. దీక్ష నిలబెట్టుకొనే నిమిత్తమై తనలో ఏ విధమైన క్రోధముగానీ ద్వేషముగానీ ఆవిర్భవించరాదు. ప్రశాంతంగా నిల్చి యాగము చేస్తున్నాడు కనుక తనకు సహాయముగా రాముడు ఉండాలని కోరాడు. రాముడనగా ఎవరు? దశరథ మహారాజు యొక్క కుమారుడు కాదు రమయతీతి రామః. ఆత్మారాముడు. ఆత్మతత్త్వము సర్వత్రా ఉంటున్నాది. ఆత్మ సర్వులయందు ఉంటున్నాది. ఈ దైవత్వమే భగవత్స్వరూపము. అదే అందరి యందు సమత్వంగా ఉంటున్నాది

మన ఆత్మసాక్షికి ఏ మాత్రము విరుద్ధముగా పోకూడదు. అదే దైవాజ్ఞ. దానిని మనము ఆచరణలో పెట్టుటానికి ఇన్ని రకములైన ప్రయత్నములు చేస్తున్నాము. దీనికి ఏ ప్రయత్నము చేయనక్కర లేదు. హృదయ పూర్వకముగా ప్రేమిస్తే చాలు. అదే ఆవిర్భవిస్తుంది. ఒక చిన్న ఉదాహరణ. చిన్న బిడ్డను క్రిందపెట్టింది. అమ్మ మిద్దెపై పని చేస్తున్నది. బిడ్డ ఏడ్చింది. పైన తల్లి పని పూర్తి వదలి క్రిందికి దిగి వస్తుంది. తల్లి వచ్చి ఆ బిడ్డను ఎత్తుకొని ఆ ఏడుపు మాన్పిస్తుంది. ఈ ప్రకృతి యందు మానవుడు అనేక కష్టములకు, దుఃఖములకు గురై పోతున్నాడు. వెంటనే ఏడుస్తాడు భగవంతుని కొర మని. అప్పుడు ఎక్కడ ఉండినప్పటికి టక్కున దిగి వచ్చేస్తాడు. ఎలా? హృదయ పూర్వకముగా ప్రార్థన చేయుటమే ఏడవటము. హృదయ పూర్వకంగా ప్రేమించటమే ఏడ్వటము. అంతగాని పైనుండి క్రిందకు తల్లి దిగి రావాలంటే నా బిడ్డ ఏ కారణంగా ఏడుస్తోంది, ఏ స్థితిలో ఏడుస్తోంది అని ఏ తల్లి ఏమాత్రం విచారించదు. ఏడుస్తే చాలు పరుగెత్తి వస్తుంది. ఈనాడు మానవులందరు ఏడుస్తున్నారు.

పుట్టినపుడు ఏడ్చినారు చచ్చినపుడు ఏడ్చినారు
మధ్యమధ్య విషయాలకు ఎందుకెందుకొ ఏడుస్తారు.
ధర్మగ్లాని సంభవింప ఉద్ధరింప ఏడ్చినార
ఎందు కోసమేడ్చినారు ఏడ్పు కోసమేడ్చినార.

దైవం కోసం ఏడ్వటం లేదు. అదియే రామకృష్ణ పరమహంస కూడా చెప్పాడు. 'స్వామి మీకు అయినట్లుగా దైవసాక్షాత్కారం మాకు అవుతుందా?' అని అడిగారు. తప్పక తప్పక జరుగుతుంది. నేను నీవు ఎట్లా మాట్లాడుతున్నామో దైవముతో నీవు కూడా అలా తప్పక మాట్లాడవచ్చు. అయితే ఎలా? ఎలా అంటే నీవు భార్యకోసం ఏడుస్తున్నావు. పిల్లలకోసం ఏడుస్తున్నావు. ఉద్యోగము కోసము పాటుబడుతున్నావు. పదవుల కోసం ఏడుస్తున్నావు. దైవము కోసం ఏడుస్తున్నావా? కేవలం అదే ఏడుపు దైవము కోసం ఏడు. తప్పక దైవం ప్రత్యక్షమవుతాడు.

దైవం ఎక్కడో లేడు. తనయందే ఉంటున్నాడు. తనలో దాగిన తాను చూడలేకపోతున్నాడు. అనేక మంది ముక్కుపైన అద్దాలు పెట్టుకుంటారు. ముఖము కడుగునప్పుడు తీసిపెడతారు తిరిగి వేసుకుంటారు. తన ముక్కుపైనున్న అద్దాలు ఎక్కడ పెట్టినవో చిక్కాలాయి? ఈనాడు అలాగే ఉంది. తన ముక్కుపైన అద్దాలు పెట్టుకొని అద్దాలెక్కడ యని వెతుకుతారు. దైవము ఎక్కడ అని వెతికే వారు తనను తాను ఎక్కడ అని వెతికే మూర్ఖులుగా ఉన్నారు. ఎక్కడ చిక్కుతాడు దైవం వారికి.

తానే దైవము. సర్వత్ర దైవమే. దైవము లేని పదార్థమే లేదు. దైవము లేని వ్యక్తియే లేదు. దైవము లేని శబ్దమే లేదు. ప్రతి వస్తువునందు, ప్రతి వ్యక్తి యందు, ప్రతి పదార్థమునందు దైవత్వము ఇమిడి ఉంటున్నది. ఎలా తెలుసుకోగలవు? నీ చుట్టూ గాలి ఉంది. నీ కంటికి కనిపిస్తున్నదా? లేదు. కంటికి కనిపించనంత మాత్రమున గాలి లేదనా అర్థం. ఆ గాలి లేక నీవు ఎలా జీవించగలవు. గాలి ఉంది, కానీ కనిపించదు. దానిని పట్టుకోటానికి చేతకాదు. చేతకానంత మాత్రమున గాలి లేదని చెప్పటానికి వీలుకాదు. కంటికి కనిపించనంత మాత్రమున దేవుడు లేడని చెప్పటానికి వీలు లేదు. నేను ఉన్నాను కాబట్టి దేవుడున్నాడు. ఎందుకంటె దైవత్వముతోనే నేను ఉండగలుగాను ఈ విధమైన ఆత్మ విశ్వాసం అధికంగా ఉండాలి. విశ్వాసము లేకుండా దైవము కావాలంటే ఏరీతిగా లభ్యమవుతుంది. తనపైన తనకు విశ్వాసముండాలి. Faith in yourself and faith in GOD ఈ రెండు ఉండినప్పుడే నీ అంతరాత్మ ఉంటుంది. నీపైన నీకు faith లేదు. దైవంపైన faith లేదు ఇక దైవాన్ని ఏరీతిగా నీవు పొందగలవు? ఇది అసాధ్యము. ఎన్ని జన్మలెత్తినా ఇది వీలుకాదు. ఎందుకంటె తనలో నున్నదానిని తాను తెలుసుకోలేకపోతున్నాడు. ఎక్కడకూ పోనక్కరలేదు. ఎక్కడో వెతకనక్కరలేదు.

ఈనాడు అన్ని దేశముల వారు ఈ వైజ్ఞానిక శాస్త్రములో కొత్తకొత్త పరిశోధనలంటూ చేస్తున్నారు. ఏనాటి నుండో ఎన్నోవేల సంవత్సరముల నుండి ఈ పరిశోధనలు జరుగుతూ వస్తున్నవి భారతదేశములో. హిరణ్యకశిపుడు ఏనాటివాడు? అతను గొప్ప సైంటిస్టు. అతను అనేకరకములుగా పంచభూతములను శోధించాడు. పంచభూతములను హస్తగతము గావించుకున్నాడు. భూమిని క్రమక్రమేణా త్రిప్పటానికి ప్రయత్నించాడు. చంద్రమండలం కూడా వెళ్ళారు. క్రమక్రమేణా నక్షత్రమండలం పోవటానికి ప్రయత్నించాడు. ధ్రువ నక్షత్రం కొంచెం మార్పు చేయాలని ప్రయత్నించాడు. కాలోపల ప్రళయం ప్రారంభమయింది. అతని కంటె మించినవారా నేటి సైంటిస్టులు. కాబట్టి భారతదేశము యొక్క దివ్యశక్తి ఎలాంటిదో అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలి. విద్యార్థి అయిన బాలుడే తండ్రికి బోధించాడు.

లోకములన్నియు నీ ఘడియలోన జయించిన వాడవు
ఇంద్రియానకము చిత్తము గెలువనేరవు

ఏమి ప్రయోజనము? నీ ఇంద్రియములు నీవు వశము చేసుకోలేనప్పుడు నీవు ఎన్ని చేసి ఏమి

ప్రయోజనము? నేను అన్ని విద్యలు చదివాను. నా గురువులు కూడా అన్ని విద్యలు బోధించారు' అన్నాడు. ఏమి బోధించారో చెప్పమన్నాడు హిరణ్యకశిపుడు.

చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులనే
చదివినవి కలవు పెక్కులు
చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ

ఏమిటా మర్మము? 'ఓం నమో నారాయణాయ' ఓం అదే ప్రణవ నాదము. అదే ప్రారంభము. అదే ఆదిశబ్దము. ఈ ఆది శబ్దము నుండి క,చ,ట,త,ప,య,శ ఎనిమిది అక్షరములు పుట్టాయి. ఈ ఎనిమిది అక్షరముల నుండియే సర్వవేదములు ప్రారంభమైనాయి. ఇదియే సర్వవేద ఉపనిషత్తులంతా అభివృద్ధి కావటానికి కారణము. పిల్లలకు తెలుసు. ఇంగ్లీషులో 26 అక్షరములుంటాయి. ఈ 26 అక్షరములలో పెద్దగ్రంథము వ్రాయవచ్చు. వయొలిన్‌లో నాలుగు వైర్లుంటాయి. ఎన్నో రాగాలు పాడవచ్చు. అదే విధముగా. అదే విధముగా ఈ అకచటతపయశ అనే ఎనిమిది అక్షరములతోనే వేదమంతా ప్రారంభమైంది. శబ్దము నుండి వచ్చినది కనుకనే శ్రుతి అని పేరు పెట్టారు. అనగా వినికిడి ద్వారా లభ్యమైంది. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము. త్రయి. ఋగ్వేదము మంత్ర స్వరూపము. మంత్రమనగా ఏమిటి? ఓం నమోనారాయణాయ, ఓం నమశ్శివాయ, ఇవి కాదు మంత్రములు. మననత్రాణ సమ్మిళితం అనగా దిన్నలువంటిది మననం చేసుకోటం మననము చేసినది ప్రాక్టీసులో పెట్టటం. ఈ మూడింటిని చేసేవాడు మనిషి. Thought, word, deed మూడు ఏకం కావాలి. ఇదియే మంత్రము. ఇట్టి మంత్ర తత్వాన్ని ఎంతగానో బోధిస్తూ వచ్చారు. ఈ మంత్రము యొక్క శక్తి ఎంతో గొప్పది. ఈ ప్రణవ నాదములో గొప్ప శక్తి ఉంది. ఈ ప్రణవము అకార, ఉకార, మకారములతో కూడినది. ఈ అక్షరములు చేరినప్పుడే శబ్దరూపము పొందుతుంది. గాయత్రీ మంత్రమందు భూర్భువస్సువః భూలోక భువర్లోక సువర్లోకమన్నారు. ఎక్కడున్నదో భూలోకము. భూలోకమనగా ప్రకృతి అంటున్నారు కాదు.కాదు. ఇది materialisation. body. దేహము. భువః vibration. ప్రాణము. సువః radiation. అదే ప్రజ్ఞానం. ప్రజ్ఞానము, ప్రాణము, దేహము ఈ మూడింటి ఏకత్వమే భూర్భువస్సువః. కనుక ఈ భూలోకము, భువర్లోకము, సువర్లోకము ఎక్కడో లేవు. అంతా మన దేహమే. The one you think you are ie body., the one others think you are అదే life.

The one you really are అదే ప్రజ్ఞానము. దీనినే ప్రజ్ఞానం బ్రహ్మ అన్నారు. విలువలేని ఇనుప పెట్టె ఇనుము పెట్టెకు ఏమీ విలువలేదు. కానీ దానిలో పెట్టే నగలకు చాలా విలువ ఉంది. మన దేహము విలువలేని ఇనుప పెట్టె. ఇందులో సదాచారములు, సద్గుణములు, సత్చింతనలు, సత్ప్రవర్తనలు ఇవన్నీ విలువైనవి ఉన్నాయి. ఈ లోపల ఉన్నవాటినే మనం చక్కగా ఉపయోగించుకోవాలి. వాటిని కాపాడుకుంటూ రావాలి. అదియే vibration. ఆ vibration లేక దేహమే మాత్రము కలవలేదు. ఇది కేవలం జడమైనది. vibration ఉండాలి. అదే life. ఆ vibration కి ఒక force ఉండాలి. ఈ బట్ట కదలుతున్నాది. ఈ కదలటానికి కారణం ఏమిటి? fan గాలి. ఆ గాలి వలనే ఇది కదలుతున్నది. అదే విధంగా life లో vibration కి radiation లో ప్రజ్ఞాన బలం ఉండాలి. వేదము 'ప్రజ్ఞానం బ్రహ్మ' 'అయం ఆత్మా బ్రహ్మ' అనింది. I am Atma and Brahma. ఎంత సులభమో చూశారా! అన్నీ మనలోనుండే వస్తున్నాయి. తత్త్వమసి. తత్త్వమనగా ఏమిటి? మన బుద్ధి యొక్క తత్త్వమే. చిత్తనం ఎలాంటిదో చెప్తే అలాంటిది అవుతుంది. మన thoughts ఎలాంటివో మన పనులు అలాగే ఉంటాయి. తత్త్వమసి. అది నేనే. ఏది మన vibration. సోహం. సో...హం. ఒకతూరి గాలిని పీల్చుకొని మరొక తూరి వదలటం. ఈ రెండు 24 గంటలు జరుగుతూనే ఉన్నాయి. నీవు నిద్రిస్తున్నా, జగడము వేస్తున్నా, నవ్వుతున్నా, భుజిస్తున్నా అది జరుగుతూనే ఉంటుంది. సర్వకాల సర్వావస్థల యందు సోహం తత్త్వం జరుగుతూనే ఉంటుంది. సోహం అంటే అర్థము ఏమిటి? సో అనగా ఆత్మ. హం అనగా నేనే. సోహం అనగా I am Atma. I am God. 24 గంటలలో 21,600 పర్యాయములు నేనే దైవము, నేనే దైవము అని ఉచ్ఛరిస్తున్నారు. కానీ దానిని మనం వినిపించుకోటం లేదు. ఈ అంతర్వాణిని వినకుండా బయటనున్న పుస్తకములు చదువుతూ కూర్చున్నావు. ఈ పుస్తకములో ఏమి ఉందని? పుస్తకములో ఏమీ లేదు. మస్తకములో ఉంది. మొట్టమొదట నీ అంతర్వాణిని అనుసరించు. అదే దైవత్వం. దైవాజ్ఞను నీవు పాలించు అదే నీ సర్వస్వము. ఇన్ని విద్యలు నీవు పుట్టినప్పుడు తెలుసుకున్నావా? లేదు. కానీ ప్రయత్నపూర్వకముగా అభివృద్ధి గావించుకున్నావు. మనలో లేనివి బయటకు రావు. క్రమక్రమేణా బయట పడుతూ వస్తాయి. లేనివి బయటకు రావటానికి వీలు కాదు. ఉన్నవి పోవటానికి వీలు కాదు. Everything is the reflection of the innerbeing. అన్నీ మన reflection reaction, resound.

దైవ విషయములో ఒక్క నిర్మలమైన ప్రేమ పెంచుకుంటే చాలు. ఈ విజ్ఞాన శాస్త్రములో ఎన్నో పరిశోధనలు చేయవచ్చు. ఈ పరిశోధనలు ప్రేమ చేతనే చేయాలి. ప్రేమ లేక రిసెర్చి చేయుటానికి వీలుకాదు. ఈ రీసెర్చి ఏమిటి? దేనికి చేస్తున్నావు? ఎవరిని చేస్తున్నావు? ఎందుకు చేస్తున్నావు? ఎలా చేస్తున్నావు? అని ప్రశ్నించుకో. ఆత్మయే దీనికి సాక్షిగా ఉంటుంది. దీనినే ఆత్మసాక్షి అన్నారు. నీ యొక్క భావములు పవిత్రమైనవిగా ఉండాలి. ఇదియే ప్రాచీన కాలమునుండి ఇన్ని పరిశోధనలకు మూల కారణము. ప్రతిదానియందు ఒక మాగ్నెట్ ఉంది. ఆ magnet యొక్క attraction power. ఆ ఆకర్షణశక్తి యొక్క స్వరూపమే భగవంతుడు. ప్రతి మానవునియందు ఉంది. కాని దైవమందు నూటికి నూరు పాళ్లు ఉంది. కనుకనే జగత్తునంతా అధికముగా ఆకర్షిస్తుంది. అట్టి magnet తో చేరినప్పుడు మనం కూడ magnet అయిపోతాము. బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి. అయస్కాంతము దగ్గర ఇనుపముక్క పెడితే అది కదులుచుంటుంది. ఆ యినుపముక్కను అయస్కాంతముదగ్గర అట్లే ఉంచితే మూడవ దినము ఇనుపముక్క అయస్కాంతమైపోతుంది. ఇదే నిజమైన పరిశోధన. దైవమునకు సమీపముగా ఉంటే, దైవప్రేమకు సమీపంగా ఉన్నప్పుడు నీవే దైవముగా మారతావు. You become god. కనుక మనం దివ్యత్వము పొందుటకు ఏ సాధనలు చేయనక్కరలేదు. ప్రేమ భావాలు మనలో రావాలి. అదియే దైవత్వముగా మారిపోతుంది.

నిన్నటి దినము ప్రైస్ ఛాన్సలరు, విద్యార్థులు అందరము కలిసి మాట్లాడుకున్నాము. 'స్వామి! 'మా అదృష్టము' అన్నారు. 'అదృష్టమంటే ఏమిటో' 'good luck' అన్నారు. 'good luck' అంటే ఏమిటి? 'మంచిప్రాప్తి' అని ఏమేమో చెబుతూ వచ్చారు. కాని అదృష్టం అది కాదు. దృష్టికి కనిపించనిది అదృష్టము. అదియే దైవత్వము. దృష్టికి కనిపించదు. ఆ అదృష్టము అన్ని తెచ్చిపెడుతుంది. అన్ని ప్రాప్తులను కలిగింపచేస్తుంది. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక తత్త్వములను కూడా వికసింపచేస్తుంది. భౌతిక లౌకిక ఆధ్యాత్మికములను కూడా వెలిగింపచేస్తుంది. ధార్మిక, నైతిక విజ్ఞానములను వెలిగింపచేస్తుంది. అదే దైవ దృష్టి. అదృష్టమనగా good luck కాదు. ఆ అదృష్టం రావాలంటే దైవప్రేమ చేతనే రావాలి. ఆ ప్రేమను మించినది మరొకటి లేదు. ఈ ప్రేమ అందరియందు ఉంది. కాని ఎట్టి ప్రేమ? ప్రాకృతమైన ప్రేమ కాదు అది. స్వార్థరహితమైన ప్రేమ. భార్యాభర్తల ప్రేమలో స్వార్థముంది. అన్నదమ్ముల ప్రేమలో స్వార్థముంది. తల్లీబిడ్డల ప్రేమలో స్వార్థముంది. ఇవన్నీ ప్రాపంచిక ప్రేమలు. దైవప్రేమ heart to heart ఎప్పుడూ ఉండేది. మార్పురానిది. ఇది ప్రేమ

చేతనే వచ్చేది. జపం చేసుకుంటూ కూర్చుంటే జపమాల చేతిలో ఉంది గానీ బుద్ధి మార్కెట్టులో ఉంది. ధ్యానమునను కూర్చుంటున్నాము. ఏమిటి ఈ ధ్యానం. ఫోటో కోసం కూర్చుంటున్నారా? దీని వలన దైవత్వము లభించదు. ఇవి మానసిక స్థిరత్వమునకు మార్గములు. దైవమును పొందుటకు ప్రేమ ఒకటే మార్గము. కనుక ఈ ప్రేమను దైవప్రేమగా మార్చుకోవాలి. నీవు ఏ పని అయినా చేయి ఆఫీసుకు వెళ్ళు, సేద్యం చేసుకో, వ్యాపారము చేసుకో ఏ పని చేసినా భగవత్ప్రీత్యర్థము చేయి. తప్పక అదే జరుగుతుంది. మాటలతో చెప్పినంత మాత్రమున చాలదు. హృదయము నుండి రావాలి. తప్పక క్షణములో దైవం చిక్కుతుంది. వెతకనక్కర లేదు. ఎందుకంటే ఎక్కడో ఉంటే కదా వెతికేది. తల్లి తండ్రులైనా కొంత దూరం కావచ్చుగానీ దైవం దూరం కాడు. దైవం ఎప్పుడు వెంటనే ఇంటనే జంటనే ఉంటాడు. ఇట్టి దైవత్వమును పొందటానికి ప్రేమ ఒకటే చాలు. ఈ ప్రేమను సంపాయించుకోండి. అప్పుడే దైవత్వము మనకు లభ్యమవుతుంది.

మన భారతీయ సంస్కృతి ఇంత సులభమార్గమును బోధిస్తూ వచ్చింది. మన వైస్ చాన్సలర్ చెప్పాడు. గుమ్మానికి మామిడి ఆకులు కడతారు. అలంకారము కోసం ప్లాస్టిక్ వి కట్టేస్తారు అయితే green leaves ఎందుకు కడుతూ వచ్చారు. ప్రాచీనకాలము నుండి మూర్ఖులైన పల్లెల వారు కూడా ప్రేమను తెలుసుకున్నారు. చిన్న ఇంటిలో పెండ్లి జరుగుతూ ఉంటుంది. ఇంటి ముందు పచ్చని ఆకులతో పందిరి వేస్తారు. ఎందుకోసం వేస్తారు? ఆ చిన్న పందిరిలో ఎక్కువ మంది చేరుతారు వారు విడిచిన కార్బన్ డయాక్సైడు ఆ పచ్చని ఆకులు పీల్చుకుంటాయి. అవి మనకు ప్రాణవాయువు నందిస్తాయి. దీనిని ఏనాడో పల్లెల వారు కనిపెట్టారు. అందుకే వారికే జబ్బులు వచ్చేవి కాదు. వాళ్ళ జబ్బులు అసలే లేవు. ఉబ్బసమనేదే లేదు. ఎందువలన? ఈ కార్బన్ డయాక్సైడ్ వృక్షములంతా పీల్చుకుంటున్నాయి. వృక్షము లెంత ఉపకారము చేస్తున్నాయి. ప్రాణవాయువునే అందిస్తున్నాయి. కానీ ఈ సత్యాన్ని గమనించలేక చదువులు పెరిగే కొలది వృక్షాలను కొట్టివేస్తున్నారు. కనుక మనకు ఆక్సిజను తక్కువైపోయింది. మనకు మనం చేతులారా తెచ్చుకుంటున్నాము ప్రమాదములు.

మన దుఃఖములకు, కష్టాలకు కారణం మన నెగిటివ్ ఆలోచనలే. ప్రకృతమైన నెగిటివ్ ఆలోచనలు. పాజిటివ్ పెట్టుకో. ఒక బల్బు ఉంది. ఒక పాజిటివ్ పెట్టు రాదు. పాజిటివ్ నెగిటివ్ రెండూ చేరినప్పుడే కాంతి వస్తుంది. body negative. నీ life positive. ఈ రెండూ చేరినప్పుడే vibration. vibration అంటే ఏమిటి? సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ.

అదియే truth అదియే wisdom. ఇది కేవలం ప్రేమ చేతనే వస్తుంది. ప్రేమతో హృదయం లో general knowledge వస్తుంది. General knowledge ఉండి ఏమి ప్రయోజనము ఈ General knowledge కి Commonsense ఏకం కావాలి. ఆ రెండు చేరినప్పుడే అక్కడ Practical knowledge బయలుదేరుతుంది.

విద్యార్థులారా! వైజ్ఞానిక శాస్త్రము అమెరికాలో, రష్యాలో, జర్మనీలో బాలా అభివృద్ధి అయింది మన భారత దేశములో లేదు అని మీరు తలచరాదు. ఈ దేశములకంతా భారత దేశమునుండే పోయింది. భారత దేశము నుండి వచ్చిన అథర్వణ వేదమే సర్వదేశములకు విజ్ఞానము నందిస్తోంది. సమస్త అస్త్ర శస్త్ర విద్యలన్నీ అథర్వణ వేదములో ఉన్నాయి. ఆరోగ్యమునకు సంబంధించినవన్నీ అథర్వణ వేదము నందున్నాయి. దీనినే భారద్వాజ మహర్షి కనిపెట్టాడు. గణితములో 3-1=2 అంటారు. ఇది లౌకికమైన జవాబు. ప్రపంచమునకు రైటే. కాని ఆధ్యాత్మికము నందు 3-1=1 అంటారు. అది ఎలా? ప్రపంచము ఒప్పుకోదే. ప్రపంచము ఒప్పుకోనక్కరలేదు నేను ఒప్పుకుంటాను. నాకు అదే సత్యము. ఎలా సత్యము? చిన్న ఉదాహరణ. ఒక అద్దముంది. నీవు పోయి అద్దము ముందు నిల్చున్నావు. నీవు, అద్దము, ప్రతిబింబము మూడున్నాయి. అద్దము తీసివేయి. ప్రతిబింబము కూడా పోతుంది. మొదట చూస్తే నీవు, అద్దము, ప్రతిబింబము మూడున్నాయి. ఈ మూడింటిలో అద్దము ఒకటి తీసివేస్తే నీవే ఉంటావు. అద్దముతో బాటు ప్రతిబింబము కూడా పోతుంది. అనగా దేవుడు- నీవు. జీవుడు-ప్రతిబింబము. ప్రకృతి-అద్దము. ప్రకృతి అనే అద్దములో జీవుడనే ప్రతిబింబము కనిపిస్తోంది. ప్రకృతిని నీవు మరచిపో. నీవు ఒకడివే దేవుడై పోతావు. ప్రకృతి ఉన్నంతవరకే జీవుడు. ఇంకొక చిన్న ఉదాహరణ ఇది పగలు. కనుక ప్రపంచమంతా కనిపిస్తోంది. ప్రపంచము కనిపించేంతవరకు దుఃఖము మనలను ఆవరించి ఉంటుంది. రాత్రి నిద్ర పోతావు. నిద్రలో ప్రపంచము లేదు. ఏదీ కన్పించదు దుఃఖము కూడా లేదు. ప్రపంచము ఉన్నప్పుడు దుఃఖము ఉంది. ప్రపంచము మరచిపోయే నిమిత్తము మెడిటేషన్ అన్నారు. ప్రపంచమును ఆ కొద్ది సమయమైనా మరవాలి. ఎప్పుడో ఆనందములో మునిగి ప్రపంచము మరచిపోతాం. కనుకనే ఆనందం. నిత్యానందం. అదే పరమానందము. అదే యోగానందము. అదే అద్వైతానందము. అదే సచ్చిదానందము. సత్ చిత్ రెండూ చేరినప్పుడు ఆనందము. పిల్లలు తెలుసుకోవాలి. సత్ అనగా being ఎప్పుడు మార్పుచెందక

ఉండటం. ఏది మార్పు చెందదు. షుగరు చేతిలో ఉంది. ఈ షుగరు పాయసంలో వేయి, టీలో వేయి, కాఫీలో వేయి దేనిలో వేసినా తీపి తీపే. ఇది ఏనాటికి మారదు. ఎక్కడున్నా మారకుండా ఉంటుంది. దేనిని ఇది చేరుతున్నదో దానికి కూడా దీని గుణము నందిస్తుంది. ఇది చిత్. ఇది నీరు. సర్వవ్యాప్తమైన పోస్తే క్రిందికే దిగుతాయి. క్రిందికి దిగే స్వభావము. చిత్ వాటరు. సత్ షుగరు రెండు కలిపితే వాటరు కాదు, షుగరు కాదు సిరప్ అవుతుంది. అసల్ ఈ చిత్ రెండూ చేరితే ఆనందము. కనుక ఈ రెండింటిని మనం ఏకం చేయాలి. జీవాత్మ, పరమాత్మ ఏకత్వం అదే శాశ్వతానందము. అదే సచ్చిదానందము. అదే అద్వైతానందము. దానినే ఏకమేవ అద్వితీయం బ్రహ్మ అన్నారు.

మనము దైవత్వము కోసము అనేక రకములుగా ప్రయత్నములు చేయనక్కరలేదు. ప్రేమను పెంచుకోండి. అందరిని ప్రేమించండి. అందరిలోనా దైవత్వము ఉన్నదని విశ్వసించండి. అయితే జీవతత్వము దైవత్వముతో ఏకము చేయాలి. విద్యార్థులు భారతీయ సంస్కృతి గురించి ఎంతో తెలుసుకోవలసి ఉంది. ఈనాటి పిల్లలు కొన్ని రకముల్లైన యోచనలు చేస్తుంటారు. స్వామి చెబుతుంటాడు caste of humanity. ఎవరైనా పేను పెండ్లి చేసుకుందాం అనుకుంటారు. నిజమే కులము లేదు. కాని కల్చరు మాట ఏమిటి? caste తీసుకుంటున్నావు. culture కూడా తీసుకోవాలి. సంస్కృతి ఇంకొకదానిలో కలవదు. మిగతా దానితో కలవదు. మనము మొట్టమొదట culture గురించి విచారించుకోవాలి. దీనినే సాంప్రదాయము అన్నారు. సాంప్రదాయమును అనుసరించినప్పుడు సుక్షేమము లభిస్తుంది. తప్పక సాంప్రదాయమును అనుసరించాలి. అస్త్రశస్త్ర చదువులన్నీ చదివి అన్ని సమానము అనుకుంటున్నాము. త్యాగరాజు చెప్పాడు. ఓ భగవంతుడా చీమ మొదలుకొని బ్రహ్మ వరకు నీవే ఉంటున్నావని చెప్పాడు. అయితే చీమ కుట్టినప్పుడు కొట్టివేస్తాము బ్రహ్మ వచ్చినప్పుడు నమస్కరిస్తాము. ఈ సమత్వము ఎక్కడపోయింది? చీమలో బ్రహ్మలో నున్నప్పుడు చీమకు కూడా నమస్కారం చేయాలి కదా! చేయము మనము. ఆకారమును ఆధారం చేసుకున్నాము మనము. ఆకారము కాదు ఆనందము ప్రధానము. దీనిలోనా దైవత్వము ఉంది దానిలోనా దైవత్వముఉంది. చీమ ఎంత చిన్నది. కుడితే ఎంత నొప్పి. ఇంతశక్తి ఉంటున్నది. చీమ చిన్నదే ఇంతశక్తి దానికి ఎక్కడ నుంచి వచ్చింది. చీమలోనే ఇంత శక్తి ఉన్నప్పుడు మానవునిలో ఎంత శక్తి ఉండాలి. మానవుని యందు సమస్త శక్తులు ఉంటున్నాయి. ఆ శక్తి లేని మానవుడే లేడు. కాని తెలుసుకొనలేక అవస్థ

16069614

న్నాడు. తెలుసుకుంటే సులభంగా ఆనందిస్తాడు. దైవత్వమును మన హృదయమందు
చుకొని తద్వారా ఆనందమును అందుకొనుటకు ప్రయత్నించండి. దేహమునకు ఒక
కావాలి. దేహము పవిత్రము కావాలంటే దైవనామము స్మరించాలి. మనసు పవిత్రము కావా
ధ్యానములో పోవాలి. జపసహిత ధ్యానము, ధ్యానసహిత జపము రెండు ఉండాలి. రెండింటి
ను సమత్వము చేసేదే ప్రేమ తత్వము. తాళము ఉంటున్నది. రెండు తాళములు కలిసినప్పు
మ వస్తుంది. జప, ధ్యానములు రెండు చేరినప్పుడే నిర్వికల్పస్థితి ఏర్పడుతుంది. ఆ నిర్వి
ు నిజమైన వికల్పము. గాఢమైన ప్రేమ ఉండాలి. విశ్వాసము కూడ ఉండాలి. విశ్వాసము
పెంచుకోవాలి. ఈప్రేమ మనం సాధించాలి.